
సెప్టెంబర్, 2012
వెల: రు. 10/-
కథాకేళి
తెలుగు కథానికల
సమాహారం




గురజాడ 'కన్యాశుల్కం' ఘట్టాలు — చిత్రాలు: ప్రవల్లిక



తెలుగులో

# కంప్యూటర్ జాతకం

| | |
|---|---|
| 55 పేజీల హెూరోస్కోప్ ఎక్స్‌ప్లోరర్ | ₹ 50 |
| 12 పేజీల మ్యారేజ్ మ్యాచింగ్ | ₹ 100 |
| 40 పేజీల లాల్‌కితాబ్ (రెమిడీస్–పరిహార) | ₹ 100 |
| 29 పేజీల న్యూమరాలజి | ₹ 100 |
| 75 పేజీల లైఫ్ సైన్ (కేరళ) | ₹ 200 |
| 200 పేజీల పరాశర | ₹ 300 |

**పేరు, పుట్టిన తేది, సమయం, పుట్టిన ఊరు వివరాలు వ్రాసి, పోస్టేజి ఛార్జీల నిమిత్తం ₹ 30 కలిపి ఎం.ఓ. చేయండి**

తెలుగులో

## వాస్తు సాఫ్ట్‌వేర్ Ver 2.0

ప్లాట్ కొలతలు ఇస్తే వాస్తుపరంగా ప్లాన్ ఇవ్వడమే కాక ప్రతి గదిలోనూ ఏ వస్తువు ఎక్కడ పెట్టుకుంటే మంచిదో, సౌకర్యంగా ఉంటుందో సూచిస్తుంది. సాఫ్ట్‌వేర్ ధర ₹ 5,000/-, 12,000/-, 20,000/-.

తెలుగులో

# కంప్యూటర్ జాతకం సాఫ్ట్‌వేర్స్

యాస్ట్రో లైట్ ₹ 3,640
మ్యారేజ్ మ్యాచింగ్ ₹ 7,000
న్యూమరాలజి ₹ 7,000
యాస్ట్రో సూట్ ₹ 25,000
పరాశర ₹ 3,500
₹ 12,000, ₹ 20,000
హెూరోస్కోప్ ఎక్స్‌ప్లోరర్ ₹ 1,250
వాక్యం ₹ 1,950
లాల్‌కితాబ్ ₹ 1,750
ఇ–కుండలి ₹ 1,250, ₹ 5,000
ప్రశ్నాకుండలి ₹ 1,350
ముహూర్తా ఎక్స్‌ప్లోరర్ ₹ 950
డైలీ యాస్ట్రాలజీ ₹ 650
టారెట్ ₹ 999
జైమిని ₹ 1,999
రెడ్ ఏస్ట్రో ₹ 2,500
లియోగోల్డ్ ₹ 5,500
అంకగణితము (న్యూమరాలజి) ₹ 7,000

VISWA INFOTECH

8, Surya Satya Apartments, Hotel Fortune
Murali Road, Beside HP Gas, Revenue Colony,
Mogalrajapuram, Vijayawada - 520 010
Phone: 0866-6666677
E-Mail: viswa.vja@gmail.com

# రచనలకు రచయితలకు స్వాగతం



**'కథాకేళి'లో ప్రచురణకు రచనలు పంపేవారు క్రింది విషయాలు గమనించవలసిందిగా మనవి.**

★ సరదాగా చదువుకోవడానికి ఉపయోగపడుతూనే ఎంతో కొంత సమాజహితం కోరే కథలకు, హాస్యకథలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

★ అనువాద / అనుసరణ కథలు అనుమతించబడవు

★ కథ సైజుపై ఎలాంటి నియమాలూ లేనప్పటికీ చిన్న కథలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

★ రచనల ఒరిజినల్ వ్రాత ప్రతులు మాత్రమే పంపించాలి. జెరాక్స్ కాపీలు అనుమతించబడవు.

★ రచనలు అరతావు లేదా ఎ4 సైజు పేపరుపై ఒక్కవైపునే వ్రాసి, వీలైనంత వరకూ కొట్టివేతలు, దిద్దివేతలూ లేకుండా ఉండాలి.

★ నచ్చిన కథకు అవసరమైన మార్పులు చేసుకునే హక్కు మాకు ఉంటుంది

★ ప్రచురించిన ప్రతి కథకూ పారితోషికం ఇవ్వడమే గాక ఆ నెల నుంచి సంవత్సరం పాటు పత్రికను ఉచితంగా పంపిస్తాం.

**కార్టూన్లు, జోక్స్:**

★ కార్టూన్లు, జోక్స్ నిరభ్యంతరంగా పంపవచ్చు (కార్టూన్స్ 11x7 సైజుకి వచ్చేలా బ్లాక్ & వైట్‌లో ఉండాలి.)

**పుస్తక సమీక్షలు:**

★ పుస్తక సమీక్షల నిమిత్తం కొత్తగా విడుదలైన పుస్తకాలు మాత్రమే (రెండు కాపీలు) పంపాలి.

★ విడుదలైన నెలరోజులలోపుగా పంపించాలి.

**సభలు / సమావేశాలు:**

★ సాహిత్య కార్యక్రమాల వార్తలు, ఫొటోలు కూడా పంపవచ్చు.

★ కార్యక్రమం జరిగిన తేదీ, స్థలం మొదలైన వివరాలతో కార్యక్రమం జరిగిన 15 రోజులలోపుగా పంపించాలి.

★ ఫొటో వెనుక సందర్భం, ఫొటోలోని వ్యక్తుల పేర్లు వివరంగా వ్రాయాలి.

సంపుటి : 7
సంచిక : 1
**సెప్టెంబర్, 2012**
ఎడిటర్: **యం. నాగకుమారి**

కథాకేళి
**మాసపత్రిక**

# వైభవంగా గురజాడ జయంతి

*దేశమును ప్రేమించుమన్నా...' గేయం గురించి తెలియని తెలుగువాడు ఉండడంటే అతిశయోక్తి కాదు. ఈ గేయాన్ని వ్రాసింది ఎవరో తెలియకపోయినా ప్రతి తెలుగువాడి గుండె తట్టి, దేశభక్తిని నింపే గేయం ఇది.*

*వివిధ సంస్థల చొరవతో ఈ గేయాన్ని రచించిన 'గురజాడ వేంకట అప్పారావు' గురించి ఈ తరం ప్రజలందరికీ తెలిసింది. గురజాడ 150వ జయంతి ఉత్సవాల పేరిట గత సంవత్సరం సెప్టెంబర్ 21న విజయనగరంలో ప్రారంభమైన కార్యక్రమాలతో గురజాడ తిరిగి తెలుగు ప్రజల మనసుల్లో జీవించడం ప్రారంభించారు.*

ఆధునిక సాహిత్యానికి ఆద్యుడుగా 'గురజాడ' వ్యావహారిక భాషలో రచనలకు ఎంతో కృషి చేసారు. ఆయన రాసిన 'కన్యాశుల్కం' నాటకం ఎంత పేరు ప్రఖ్యాతులు పొందిందో తెలుగువారికి తెలియనిదికాదు. ఆ నాటకం ఇప్పుడు చూసినా అందులో ఏ మాత్రమూ 'పాత' వాసనలు కనబడవు. అదే ఈ నాటకం గొప్పదనం. ఆధునిక నాటకమే కాక ఆధునిక కవిత్వం, ఆధునిక కథానికలకు కూడా ఆయన అంకురార్పణ చేసారు.

*ఆనందించదగ్గ పరిణామమేమిటంటే 'గురజాడ' జయంతి ఉత్సవాలకు రాష్ట్రప్రభుత్వం నడుం బిగించడం. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 21 వరకు విజయనగరంలోను, 21న హైదరాబాదులోనూ ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. గురజాడ జయంతి – సెప్టెంబర్ 21న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో బాలలచే 'దేశమును ప్రేమించుమన్నా...' గేయాన్ని పాడించడం, ఆ రోజుని 'ఆధునిక స్వాహిత్య దినోత్సవం'గా పాటించాలని నిర్ణయించడం ఎంతో ఆనందించదగ్గ పరిణామాలు. తెలుగు అకాడమీ ద్వారా గురజాడ ప్రచురణలను పునర్ముద్రించడం అభినందించదగ్గ విషయం.*

ఈ విషయంలో తమవంతు కృషిచేసిన సాహితీ సంస్థలకు, ముఖ్యంగా 'వేదగిరి కమ్యూనికేషన్స్–హైదరాబాద్' వారికి అభినందనలు.

**ముఖచిత్రం: 'తెలుగు జాడ – గురజాడ' చిత్రకారుడు: డా॥ ఎమ్. ఉదయ్‌కుమార్**
**కథలకు చిత్రాలు: పాణి, శివాజి, ఎవియం, రాజేంద్ర. పేజి లే–అవుట్: గిరిధర్**

Printed, Published and Owned by M. Rama Rao at 29-25-43A, Vemuri Vari Street, Suryarao Pet, Vijayawada - 520 002 and Printed at Ratna Printing Works, 28-19-29, Janda Street, Arundel Pet, Vijayawada - 2. A.P. Editor: M. NAGAKUMARI

# దేశమును ప్రేమించుమన్నా...

దేశమును ప్రేమించుమన్నా
మంచిఅన్నది పెంచుమన్నా;
వట్టిమాటలు కట్టి పెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్!

పాడిపంటలు పొంగిపొర్లె
దారిలో నువు పాటు పడవోయ్;
తిండి కలిగితె కండకలదోయ్
కండ కలవాడే మనిషోయ్!

ఈసురోమని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయ్;
జల్దుకుని కళలెల్ల నేర్చుకు
దేశ సరుకులు నింపవోయ్!

అన్ని దేశాల్ క్రమ్మవలెనోయ్
దేశి సరుకుల నమ్మవలెనోయ్;
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తిసంపద లబ్బవోయ్!

వెనుక చేసిన కార్యమేమోయ్?
మంచి గతమున కొంచెమేనోయ్;
మందగించక ముందు అడుగేయ్
వెనకపడితే వెనకేనోయ్!

పూను స్పర్ధను విద్యలందే
వైరములు వాణిజ్యమందే;
వ్యర్థ కలహాల పెంచకోయ్
కత్తి వైరము కాల్చవోయ్!

దేశాభిమానము నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్;
పూని యేదైనాను నొకమేల్
కూర్చి జనులకు చూపవోయ్!

ఓర్వలేని పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్;
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐక్యమత్యం నేర్చవోయ్!

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కద్దోయి?
ఒకరి మేల్ తన మే లనెంచే
నేర్పరికి మేల్ కొల్లనోయ్!

సొంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడ్పడవోయ్;
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్!

చెట్టపట్టల్ పట్టుకుని
దేశస్థులంతా నడవలెనోయ్;
అన్నదమ్ములవలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్!

మతం వేరైతేను యేమోయ్
మనసు లొకటై మనుషులుంటే;
జాతమన్నది లేచి పెరిగీ
లోకమున రాణించునోయ్!

దేశమనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్త వలెనోయ్;
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండ వలెనోయ్!

ఆకులందున అణిగి మణిగి
కవిత కోయిల పలక వలెనోయ్;
పలుకులను విని దేశమం దభి
మానములు మొలకెత్త వలెనోయ్!

# శుభాకాంక్షలు



పాఠకులకు **'వినాయకచవితి'** శుభాకాంక్షలు. ఈ పండుగతోబాటు మనం ఈ సంవత్సరం మరో పండుగను కూడా జరుపుకుంటున్నాం. అదే... **'గురజాడ జయంతి'**.

గురజాడ 150వ జయంతి సందర్భంగా 'కథాకేళి'ని పునఃప్రారంభించి, ఈ సంచికను మీ చేతుల్లో ఉంచుతున్నందుకు ఎంతో ఆనందిస్తున్నాం. పత్రికను తిరిగి ప్రారంభించాలని ఆకాంక్షిస్తూ, మాకు ప్రోత్సాహాన్ని అందించిన మిత్రులకు, పాఠకులకూ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇకముందు పత్రికను ప్రతి నెలా తీసుకు రావడానికి కృషిచేస్తామని తెలియజేస్తున్నాం.

– ఎడిటర్


కథాకేళి **సంవత్సర చందా రు. 120/- మాత్రమే**

మీ చందాలను ఈ క్రింది చిరునామాకు M.O. చేయండి. (హైదరాబాద్/విజయవాడ/గుంటూరు/తెనాలి చెక్కులు కూడా అంగీకరించబడతాయి).

**CRESCENT PUBLICATIONS**
29-25-43A, Vemuri Vari Street
Suryarao Pet, VIJAYAWADA - 520 002
Phones: 0866 - 6662666, 6663666
9030 663666, Fax: 0866-6640666
E-Mail: crescent.vja@gmail.com


## ఈ సంచికలో...


**ఆధునిక యుగకర్తకి అక్షరనివాళి** — 10
డా॥ వేదగిరి రాంబాబు

**అరచేతిలో జాతకం** — 27
రాచపూటి రమేష్

**అనాధ** — 30
మొలుగు కమలాకాంత్

**అవకాశం** — 30
ఎమ్.వి.ఎస్.ఎస్. ప్రసాద్

**జీవితసంధ్య** — 40
మ. రుక్మిణీగోపాల్

**నమ్మకం** — 46
వి. కుసుమ

**నాన్న మీద ఒట్టు** — 52
ఎమ్. రమేష్‌కుమార్

**మనసున మనసై** — 58
వాలి హిరణ్మయీదేవి

**సమ్మతం** — 64
నందుల వెంకటేశ్వరరావు

**ఆరాటంలో పోరాటం** — 69
ఐతా చంద్రయ్య

**పోరబాట్లు** — 76
కాటూరు రవీంద్రత్రివిక్రమ్

**అబ్బులు** — 82
అమృతపాణి

**భారతి** — 88
ఎనుగంటి వేణుగోపాల్

**నమ్మాల్సిందేనండోయ్!** — 94
డా॥ సాయిఅయితిక

**పుస్తక సమీక్ష** — 98

# రాజకీయ పార్టీలు - విరాళాలు

గత ఏడేళ్లలో దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు రూ. 4,662 కోట్లను విరాళాల రూపం లో ఆర్జించాయి. ఇందులో సింహభాగం అధి కార కాంగ్రెస్‌దే! విరాళాలు, ఇతర మార్గాల్లో ఆ పార్టీకి రు. 2088 కోట్లు వచ్చాయి. ఆ తర్వాతి స్థానం ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీదే. ఆ పార్టీకి ఏడేళ్లలో రు. 994 కోట్లు విరాళాలు కార్పొరేట్ కాంట్రిబ్యూషన్‌గా వచ్చాయి. ఇక ఈ విరాళాల్లో మూడో స్థానం ఎవరిదో తెలుసా?

నిన్న మొన్నటి వరకూ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉండి, యూపీఏకి బయటి నుంచి మద్దతు తెలుపుతున్న బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి)ది. ఆ పార్టీ విరాళాల రూపంలో రు. 484 కోట్లను ఆర్జించింది. విరాళాల ఆర్జనలో నాలుగో స్థానం సీపీఎం (రు. 417 కోట్లు) కాగా, ఐదో స్థానం సమాజ్‌వాదీ పార్టీది (రు. 279 కోట్లు). ఇక మన రాష్ట్రంలో 2004 నుంచి ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీకి విరాళాలుగా రు. 53 కోట్లు వస్తే... తెలంగాణ రాష్ట్ర సమితి (టి.ఆర్. ఎస్.) రు. 10 కోట్లను ఆర్జించింది. 2009-11 మధ్య కాలంలో టీఆర్ఎస్ సంపాదించిన ఆదాయంలో 99.98 శాతం విరాళాలే.

అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఈ డబ్ల్యు), స్వచ్ఛంద సంస్థలు ఈ వివరాలను వెల్లడించాయి. ఆయా పార్టీలు 2004-11 మధ్యకాలంలో ఆదాయ పన్ను శాఖకు సమ ర్పించిన ఐటి రిటర్నులు, ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్లను సమాచార హక్కు చట్టం కింద తీసుకుని దేశంలోని 42 ప్రధాన పార్టీల ఆదాయాన్ని ఆ స్వచ్ఛంద సంస్థలు వెల్లడిం చాయి. వీటిలో ఆరు జాతీయ పార్టీలు కాగా, 36 ప్రాంతీయ పార్టీలు. ఏటా కేవలం ఎస్పీ, ఏఐఏడిఎంకె, జేడీయూ, శివసేన, టీడీపీ మాత్ర మే ఎన్నికల కమిషన్‌కు క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాయి. శిరోమణి అకాలీ దళ్, డీఎంకే, ఆర్‌జేడీ, లోక్‌జనశక్తి, జేడీఎస్, బీజేడీ, టీఆర్ఎస్, సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్ తదితర పార్టీలు తమకు వచ్చిన విరాళాల వివరాలను ఎన్నికల కమిషన్‌కు ఎప్పటికప్పుడు సమర్పించడంలేదు. 2004 నుంచి రాజకీయ పార్టీల ఆదాయం గణనీయంగా పెరుగుతోం దని వివరించాయి.

విశేషం ఏమిటంటే... ఈ విరాళాల్లో గుప్త దానాలే ఎక్కువ! తమకు వచ్చిన విరాళాల్లో అత్యధికం 'గుర్తుతెలియని' వ్యక్తులు, కంపెనీ లూ ఇచ్చాయంటూ రాజకీయ పార్టీలు వారి పేర్లను బయటపెట్టడంలేదు. నిబంధనల ప్రకా రం రు. 20 వేలకు పైన విరాళం ఇచ్చిన వారి పేర్లను రాజకీయ పార్టీలు ఏటా బయట పెట్టాలి. లేకపోతే ఆదాయ పన్ను చట్టం కింద వాటికి మినహాయింపు వర్తించదు.

విదేశా మార్గాల ద్వారా రాజకీయ పార్టీలు విరాళాలను తీసుకోరాదు. కానీ, పార్టీలు ఈ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. 2009-11 మధ్యకాలంలో ఫలానావాళ్లు తమకు విరాళం ఇచ్చారంటూ బీజేపీ బయటపెట్టిన పేర్లు కేవలం 22.76 శాతమే. ఇక అధికార కాంగ్రెస్ అయితే మరీ దారుణం. కేవలం 11.89 శాతం మంది విరాళాలు ఇచ్చినవారి పేర్లను మాత్రమే ఆ పార్టీ వెల్లడించింది. ఎన్సీపీ

4.64 శాతం, సీపీఎం కేవలం 1.29 శాతం విరాళాలు ఇచ్చిన వారి వివరాలను మాత్రమే బయటపెట్టాయి. మరో విశేషం ఏమిటంటే... 2009-11 మధ్యకాలంలో రు. 172 కోట్లను ఆర్జించినా, తమ పార్టీ రు. 20 వేలకు పైన విరాళాలను స్వీకరించలేదని బీఎస్ పి ప్రకటిస్తే... వివిధ మార్గాల్లో విరాళాలు సేకరించిన తమ పార్టీ అగ్రనేతలు ఏబీ బర్ధన్, డి. రాజా రు. 65 లక్షలు, రు. 21 లక్షలను అందజేసారని సీపీఐ ప్రకటించింది.

విచిత్రం ఏమిటంటే మైనింగ్ కుంభకోణం లో పీకల్లోతు కూరుకుపోయిన కొన్ని కంపెనీల నుంచి కూడా రాజకీయ పార్టీలు విరాళాలు స్వీకరించాయని ఆరోపించాయి. విదేశీ లిస్టెడ్ కంపెనీల నుంచి కూడా విరాళాలు స్వీకరించి రాజకీయ పార్టీలు ఎఫ్ఆర్సీఏ నిబంధనలను తుంగలోకి తొక్కాయని విమర్శించాయి. 2004 లో కాంగ్రెస్ పార్టీ రు. 222 కోట్లను ఆర్జించగా, 2011 కు వచ్చేసరికి అది కాస్తా రు. 307 కోట్లకు చేరుకుంది. కాంగ్రెస్‌కు వచ్చిన ఆదాయంలో ఎక్కువ శాతం 'కూపన్'ల విక్రయం ద్వారానే వచ్చింది. 2004 నుంచి కేంద్రంలో ఆ పార్టీ అధికారాన్ని చెలాయిస్తున్నా కాంగ్రెస్ సంపాదన రు. 2008 కోట్లలో రాజకీయ విరాళాల ద్వారా వచ్చింది కేవలం 14.42 శాతమే. కానీ, బీజేపీ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఆ పార్టీ సంపాదించిన రు. 994 కోట్లలో ఏకంగా 81.47 శాతం కార్పొరేట్ విరాళాలు.

ఈ విరాళాలు లండన్‌కు చెందిన వేదాంత సహా ప్రధాన కంపెనీల ఆధ్వర్యంలోని ట్రస్టుల నుంచి వచ్చినవే. కార్పొరేట్ కంపెనీలు నిర్వహిస్తున్న ఎన్నికల ట్రస్టుల వ్యవహారాలపై మరింత పారదర్శకత అవసరమని, రాజకీయ పార్టీలను పౌర సంస్థలుగా ప్రకటించాలని డిమాండ్ చేసాయి.

## ఎన్నికల ట్రస్టులు!

పలు ఎన్నికల ట్రస్టులు పార్టీలకు విరాళాలను కుమ్మేశాయి. వాటిలో జనరల్ ఎలక్టోరల్ ట్రస్ట్, పబ్లిక్ అండ్ పొలిటికల్ అవేర్‌నెస్ ట్రస్ట్, భార్తీ ఎలక్టోరల్ ట్రస్ట్, ఎలక్టోరల్ ట్రస్ట్, హార్మోనీ ఎలక్టోరల్ ట్రస్ట్, సత్య ఎలక్టోరల్ ట్రస్ట్, చౌగులే ఛారిటబుల్ ట్రస్ట్, కార్పొరేట్ ఎలక్టోరల్ ట్రస్ట్ తదితరాలు ఉన్నాయి.

వీటిలో 2003-11 మధ్యకాలంలో జనరల్ ఎలక్టోరల్ ట్రస్ట్ కాంగ్రెస్ పార్టీకి రు. 36.46 కోట్లు ఇస్తే, బీజేపీకి రు. 26.07 కోట్లు విరాళంగా అందజేసింది. ఆ తర్వాతి స్థానం భార్తీ ఎలక్టోరల్ ట్రస్ట్‌ది. ఈ సంస్థ కాంగ్రెస్‌కి రు. 11 కోట్లు, బీజేపీకి రు. 6.10 కోట్లు ఇచ్చింది. కేవలం 2003-05 మధ్యకాలంలోనే పబ్లిక్ అండే పొలిటికల్ అవేర్‌నెస్ ట్రస్ట్ బీజేపీకి రు. 9.5 కోట్లు ఇచ్చింది. ఇక ఎలక్టోరల్ ట్రస్ట్ 2004-10 మధ్యకాలంలో కాంగ్రెస్‌కి రు. 9.96 కోట్లు, బీజేపీకి రు. 6.82 కోట్లు ఇచ్చింది.

రాజకీయ పార్టీలు, పలు కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు పెద్దఎత్తున విరాళాలను అందజేసాయి. వాటిలో... టోరెంట్ పవర్ లిమిటెడ్, ఏసియానెట్ టీవీ హెూల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్, స్టెర్లైట్ ఇండస్ట్రీస్, ఐటీసీ లిమిటెడ్, వీడియోకాన్ ఇండస్ట్రీస్, ఎల్&టి, రస్సెల్ క్రెడిట్ తదితర సంస్థలు ఉన్నాయి.

విరాళాల్లో టోరెంటోదే అగ్రస్థానం. ఈ సంస్థ 2003-11 మధ్యకాలంలో కాంగ్రెస్‌కి రు. 14.15 కోట్ల విరాళం ఇచ్చింది.

'ఆంధ్రజ్యోతి' సౌజన్యంతో...

సెప్టెంబర్ 21 - గురజాడ జయంతి

# ఆధునిక సాహిత్య దినోత్సవం

గ్రంథాలు కేవలం కొందరికే అందుబాటులో ఉండడం, కష్టసుఖాలు చెప్పుకునే భాష, గ్రంథభాష వేరుకావటం, విద్యాబోధన కూడా గ్రాంధికంలో జరగటం లాంటి అస్తవ్యస్థ పరిస్థితుల్ని చూసి చలించిన గురజాడ వేంకట అప్పారావు కన్యాశుల్కంతో ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. నిప్పుకు నీరు తోడైనట్లు ఆ రాముడికి హనుమంతు గిడుగు రామమూర్తిగారు తోడవటంతో అది ప్రజా ఉద్యమం అయింది. ఇప్పుడు గ్రంథ రచన, విద్యాబోధన కూడా మాట్లాడుకునే భాషలో జరుగుతున్నాయి.

కన్యాశుల్కం మాట్లాడుకునే భాషలో రాయటానికి గురజాడవారు ఎంతో కష్టపడాల్సి వచ్చింది. మొట్టమొదట వ్యావహారిక భాషలో వచ్చిన తెలుగు రచన అది. తెలుగులోనే కాదు, దేశంలోనే మొదటి వ్యావహారిక భాషా రచన అని చెప్పవచ్చు. గురజాడ వ్యావహారిక భాషలో 'కన్యాశుల్కం' రాసిన తరువాత ఆరు సంవత్సరాలకు రవీంద్రనాథ్ టాగూర్ వ్యావహారిక బెంగాలీ భాషలో 'ఘరేబైరె' అనే నవలను రాశారు. వయసులో టాగూర్ కన్నా గురజాడ ఒక సంవత్సరం చిన్న.

నాటి సామాజిక రుగ్మతల మీద తన రచనలతో దండయాత్ర చేసి, అక్షరాన్ని ఆయుధంగా ఉపయోగించుకోవచ్చని చెప్పిన మహనీయుడు గురజాడ.

వ్యావహారిక భాషని వాడుకలోకి తీసుకురావడానికి ఆధునిక నాటకమే కాదు, ఆధునిక కవిత్వం ఆధునిక కథ కూడా ప్రథమంగా ఆయన చేతుల్లోనే రూపుదిద్దుకున్నాయి. ఆయన రాసిన దేశభక్తిగేయం ఏ దేశానికైనా దైశభక్తిగేయం అవుతుంది.

గ్రాంథిక భాషని ఎందుకు విసర్జించాలో, వ్యావహారిక భాషకు ఎందుకు పట్టం గట్టాలో చెపుతూ చనిపోవటానికి ఒక సంవత్సరం ముందు రాసిన 'మినిట్ ఆఫ్ డిసెంట్'ని చదివితే ఆయన భాషా శాస్త్రవేత్త అనే విషయం కూడా మనకు అర్థం అవుతుంది.

ఇలా తెలుగు భాషకు, సాహిత్యానికి ఎంతో మేలుచేసిన గురజాడని తెలుగు వారు ఏనాటికీ మరచిపోలేరు.

ఒక మనిషి ఎంతకాలం జీవించాడన్నది ముఖ్యం కాదు. చనిపోయినా అందరి మనస్సుల్లో ఎన్నో ఏళ్ళు జీవించటం గొప్ప విషయం. గురజాడ చనిపోయి 97 ఏళ్ళు అయింది. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు అన్నట్లు "గురజాడ మరణించిన తరువాత మన మనస్సుల్లో జీవించటం ప్రారంభించారు" అన్నారు. అది నిజం.

2011 సెప్టెంబర్ 21 నుంచి 2012 సెప్టెంబర్ 20 వరకు 150వ జయంతోత్సవాల్ని రాష్ట్రం అంతటనే కాదు ఇతర రాష్ట్రాలలో, విదేశాల్లో కూడా ఘనంగా జరుపుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం 19,20,21 తేదీలలో గురజాడ 150వ జయంతి ముగింపు ఉత్సవాల్ని రాష్ట్రవ్యాపితంగా ఘనంగా నిర్వహిస్తోంది. అంతేకాదు ఏటా సెప్టెంబర్ 21 గురజాడ పుట్టినరోజుని 'ఆధునిక సాహిత్య దినోత్సవం'గా జరపాలని నిర్ణయించింది. ఈ సంవత్సరం సెప్టెంబర్ 21 ఉదయం 11 గంటలకి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో గురజాడ రాసిన 'దేశమును ప్రేమించుమన్నా' గేయాన్ని ఆలపించాలని పిలుపునిచ్చింది.

ఈ నేపథ్యంలో గురజాడ గురించి సమగ్రంగా తెలియజేసే ఈ ప్రత్యేక వ్యాసం అందిస్తున్నాం. గతంలో 'కథాకేళి' ప్రచురించిన ప్రత్యేక సంచిక మీకు గుర్తుండే ఉంటుంది. ఆ సంచికకు లభించిన పాఠకాదరణ 'గురజాడ' మీద తెలుగు ప్రజలకు ఉన్న గౌరవానికి చిహ్నంగా భావించవచ్చు. అదే కోవలో ఈ సంచిక కూడా ఈ ప్రత్యేకవ్యాసం ద్వారా పాఠకుల అభిమానం సంపాదిస్తుందని ఆశిస్తున్నాం.

– ఎడిటర్

# ఆధునిక యుగకర్తకి అక్షరనివాళి



## ఆంధ్రభాషపట్ల అభిమానాన్ని పెంచుకో

మెట్రిక్యులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన గురజాడ వేంకట అప్పారావు, సి. చంద్ర శేఖరశాస్త్రి ప్రిన్సిపాల్‌గా వున్న విజయనగరం కళాశాలలో చేరారు. ఆయన స్ఫూర్తితోనే గుర జాడకి ఆంగ్లభాషపట్ల అభిరుచి పెరిగింది. చదువుకునే రోజుల్లోనే ఆంగ్లభాషలో చక్కటి పద్యాలు, వ్యాసాలు రాయడానికి కారణం ఆయనే. గుండుగుర్తి వేంకట రమణయ్య పంతు లు విజయనగరంలోనే 'ఇండియన్‌లీషర్ అవర్' అనే పత్రికను నడిపేవారు. గురజాడ తన పదహారవ యేటనే రాసిన 'కుక్' ఆంగ్ల గీతంతో బాటు 'సారంగధర' మొదట ఆ పత్రికలోనే ప్రచురితమయింది. మరికొన్ని గురజాడ ఆంగ్ల రచనలు ఈ పత్రికలో ప్రచురితమయ్యాయి.

గురజాడకి గుండుగుర్తి వేంకటరమణయ్య పంతులు ద్వారానే కలకత్తాలోని 'రీస్ అండ్ రయ్యత్' సంపాదకుడు శంభుచంద్రముఖర్జీతో పరిచయమైంది.

ఆ రోజుల్లో కలకత్తా నుంచి వచ్చే 'రీస్ అండ్ రయ్యత్' ఆంగ్ల పత్రికలో రచనలు ప్రచు రణ కావడం అంటే సామాన్య విషయం కాదు. ఎంతో యోగ్యమైన రచనల్ని మాత్రమే ఆ పత్రిక లో ప్రచురించేవారు. 1883లో అంటే గుర జాడ 21వ సంవత్సరంలో – ఎఫ్.ఎ. రెండవ సంవత్సరం చదివేరోజుల్లో 'రీస్ అండ్ రయ్యత్' లో 'సారంగధర' పునఃప్రచురణ జరిగింది. దీనిని చదివి విజయనగర రాజు ఆనంద గజపతిరాజు గురజాడ పట్ల ప్రత్యేకాభిమానాన్ని పెంచుకుంటే, ప్రచురించిన శంభుచంద్ర ముఖర్జీ కూడా గురజాడ పట్ల ప్రత్యేక ప్రేమని పెంచుకున్నారు. గురజాడకీ ఆయనంటే అభి మానం ఏర్పడింది. ఇద్దరిమధ్యా ఉత్తరప్రత్యుత్త రాలు కొనసాగేవి. గురజాడని పరిపూర్ణ సాహి త్యజీవిగా మార్చడానికి శంభుచంద్రముఖర్జీ ఎన్నో సలహాలనిచ్చేవారు.

"చదువు. ఆలోచన రేకెత్తించే కావ్యాలేకాక, అన్నిరకాల పుస్తకాలూ చదువు. అయితే చదువే సమస్తం కాదు. జీవితం స్థానాన్ని అది దురాక్ర మించకూడదు. జీవితానుభవానికి ప్రథమ స్థానం, పుస్తకానుభవానికి రెండోస్థానం ఇవ్వు. ప్రకృతిని బాగా చదువు. అదే గొప్ప పాఠశాల. దగ్గరలో ఉన్న చోట్లకే వెళ్ళిచూడు. అందాన్ని, అందవికారాన్ని కూడా చూడు... మనుషుల మానసిక ప్రవృత్తులననుసరించి వాటి బలా

డా॥ వేదగిరి రాంబాబు

బలాలను సరిగా గమనించి మరీ అనుసరించు. ఈ విషయాల గురించి ఇతరులేమి చెప్పారో గుర్తుంచుకుంటూనే, వాళుమీద అట్టే ఆధారపడ కుండా నీమీద ఎక్కువ నిఘా ఉంచుకో. నీ స్వశక్తి సామర్థ్యాలనే వెలికితీసుకోవాలిగాని, ఇతరులను అనుకరించకూడదు. నీదికాని భాష లో రాస్తున్నావు గనుక – బాగా చదువుకుని, దాన్ని నీ చెప్పుచేతుల్లోకి తీసుకోవాలి. ఆ భాషని మాట్లాడే వాళు మనోభావాల్ని ఎలా ప్రకటించు కుంటారో తెలుసుకునేందుకు చదివేదేదో ఒళు దగ్గర పెట్టుకుని చదవాలి. నీ ప్రతిభకి తగిన దారిని నువ్వే ఎన్నుకోవాలి. భాషమీద అధికారం వచ్చాకే నువ్వు చెప్పదలచుకుంది చెప్పు...” ఇలాంటి ఎన్నో విషయాల్ని ఉత్తరాల ద్వారా గురజాడకి బోధించారు శంభుచంద్ర ముఖర్జి.

ఆయన బెంగాలి, ఈయన ఆంధ్రుడు. ఇద్దరూ ఆంగ్లభాష ద్వారా దగ్గరయ్యారు.

విచిత్రమేమిటంటే శంభుచంద్రముఖర్జీ “ఆంగ్ల భాష పట్ల వ్యామోహాన్ని తగ్గించుకో – ఆంధ్ర భాష పట్ల అభిమానాన్ని పెంచుకో. అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని చెడును ఎండ గట్టి, మంచికి మేలుచేస్తూ ఆంధ్రప్రజల అభిమా నాన్ని పెంచుకో...” అని సలహా ఇచ్చారు గుర జాడకి.

ఆ సలహాయే తెలుగులో ఒక మహాకవి తయారవడానికి కారణమైంది. మరెందరికో ఈ సలహా స్ఫూర్తి కావచ్చు కూడా.

## కష్టసుఖాలు చెప్పుకునే భాష గ్రంథ రచనకు ఎందుకు పనికిరాదు?

కష్టసుఖాలు చెప్పుకోవడానికి ఉపయో గించుకునే భాష గ్రంథ రచనకు ఎందుకు పనికి రాదు? అన్న గురజాడ ప్రశ్న పెద్ద ఉద్యమానికే దారితీసింది.

ఆయన ఈ ప్రశ్నకి తనకి తాను వేసుకోవ డమేకాదు, సమాజానికీ వేసారు. కేవలం ప్రశ్న వేసి ఊరుకోకుండా – అందుకు అవసరమైన కృషినీ చేశారు.

ఆ కృషిలో ఆయన తెలుగువారికందించిన మొదటి రచన ‘కన్యాశుల్కం’. ఆయన తెలుగు లో, వ్యావహారిక భాషలో రాసిన మొదటి రచన.

నేను కన్యాశుల్కం నాటకాన్ని వాడుక భాషలో రాశాను. ఎందుకంటే నాటకం చూసే ప్రజలకి బాగా అర్థమవుతుందనే కాక, ఇది హాస్యరసానికి తగినదనీ నా అభిప్రాయం... అంటూ 1897లో వచ్చిన కన్యాశుల్కం మొదటి ప్రచురణ పీఠికలో గురజాడ పేర్కొన్నారు.

అంతేకాదు ‘దురాచారాన్ని ఎండగట్టి, ఉన్న తమైన నైతిక ప్రమాణాలను వ్యాపింపచేయ డానికి మించిన కర్తవ్యం సాహిత్యానికి మరొ కటిలేదు. ప్రజాబాహుళ్యానికి పుస్తకపఠనం అలవాటయ్యేదాకా ఇలాంటి ఆరోగ్యకర ప్రభావ వ్యాప్తికి నాటకరంగాన్ని ఆశ్రయించాల్సి వచ్చిం ది. అందుకే ప్రజలు మాట్లాడుకునే భాషలో ఈ నాటకాన్ని రాశాను. అంతే కాకుండా తెలుగు భాష నాటకరచనకి అనువైంది కాదన్న దురభిప్రాయాన్ని దూరం చేయడానికి ఈ నాటకరచనకు పూనుకోవాల్సి వచ్చిందని కూడా రాసుకున్నారు గురజాడ.

తెలుగులో మొదటి సాంఘిక నాటక రచన కు పురిగొల్పిన విశేషాల్ని కన్యాశుల్కం ముందు మాటలో గురజాడ ఇలా రాసుకున్నారు...

‘ఆసాంతం వాడుక భాషలో వెలువడిన

నాటకం నా కన్యాశుల్కమేననుకుంటాను... మనమెవ్వరం సిగ్గుపడడంలేదుగాని, కొందరు మాట్లాడుకునే భాషలో రాయడానికి సిగ్గుపడుతున్నారు' అంటూనే వాడుక భాషలో రాయడంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించీ చెప్పారు.

'ఈ కన్యాశుల్కం నాటకాన్ని అచ్చువేయడంలో నేనొక చిక్కుని ఎదుర్కోవాల్సి వచ్చింది. వ్యావహారికభాషలోని అనేక ఉచ్చారణలు తెలుగువర్ణమాలలో లేవు. తెలుగు శబ్దశాస్త్రం ప్రస్తుతంవున్న పరిస్థితులలో అటువంటి ఉచ్చారణను దానికి సన్నిహితంగావుండే ఉచ్చారణలపై ఒక అడ్డగీత ద్వారా సూచించడంతో తృప్తిపడాల్సి వచ్చింది. అనునాసిక తోడుగా అర్ధానుస్వారాన్నుంచాను.

మాటలద్వారా భాషలో మార్పురాదు, రాతలతోనే భాషలో మార్పుతేగలం అని నమ్మారు కాబట్టే 1910లో వ్యావహారిక భాషోద్యమాన్ని తీవ్రతరం చేయడానికి ఆధునిక కథ, ఆధునిక కవిత్వానికి శ్రీకారం చుట్టారు.

వ్యావహారిక భాషోద్యమంలో గ్రాంధిక వాదుల్ని ఎదుర్కోవడానికి గురజాడకి ఆప్త మిత్రులు గిడుగు రామ్మూర్తి పంతులుగారు అండగా నిలిచారు. గురజాడ అకాలమరణం తరువాత గిడుగు వ్యావహారిక భాషోద్యమాన్ని శక్తివంతంగా ముందుకు నడిపారు.

వ్యావహారిక భాషలో గురజాడ కన్యాశుల్కం రాసిన ఆరేళ్ల తర్వాత బెంగాలీలో మొదటి వ్యావహారిక భాషారచన 'ఘరై బైరే'ని రవీంద్రనాథ్‌ఠాగూర్ రాశారు. మన తెలుగు భాషకి నూత్నజనసత్వాల్ని నింపిన యుగకర్త గురజాడ. శ్రీశ్రీ అన్నట్లు అప్పటి నుంచీ ఆయనదే మనకి అడుగుజాడ!

## అసంపూర్ణ 'కొండు భట్టయం'

'డామిట్ కథ అడ్డం తిరిగింది' అనే గిరీశం మాటల్తో 'కన్యాశుల్కం' ముగుస్తుంది.

కొన్ని సమస్యలకు సమాధానం లేకుండానే నాటకం ముగిసిందా అనిపిస్తుంది. కొన్ని పాత్రల్ని మధ్యలో అలా వదిలేసారేమోననిపిస్తుంది.

"అందుకేనేమో ఈ నాటకానికి అనుబంధంగా మరో నాటకాన్ని రాయాలనుకున్నారు మా నాన్నగారు. అదే కొండుభట్టీయము" అన్నారట గురజాడ వేంకట అప్పారావుగారి పుత్రులు వేంకట రామదాసుగారు.

అప్పారావుగారికి మండపాక కొండలరావు అనే ఆయనమీద చాలా అభిమానముండేదట. ఆయన కన్యాశుల్కంలోనూ నటించారు. అందుకని ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోవడానికి తమనాటకానికి 'కొండుభట్టీయం' అనే పేరుని పెట్టారట.

1906లో కొండుభట్టీయం చిత్తుప్రతిని పూర్తిచేశారట గురజాడ. దాన్ని సాపురాసేలోపు రాణిగారివెంట నీలగిరి వెళాల్సి వచ్చిందట. తిరిగి వచ్చేసరికి 'కొండు భట్టీయము' చిత్తుప్రతి కనిపించలేదు. దాంతో కొండుభట్టీయము మ్మీ రాయడానికి పూనుకున్నారు.

ఇంతలో కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శింపచేయడానికి ఓ ప్రతి కావాలని రాణి అలక రాజేశ్వరి దత్తపుత్రులైన విజయరామగజపతి గారు గురజాడని కోరారట.

"నా దగ్గర ఒక్క ప్రతీ లేదు. దాన్ని పూర్తిగా తిరగరాస్తున్నాను. అచ్చుకాగానే ప్రతిని మీకు సమర్పించుకుంటాను" అన్నారట.

అందుకే మిగతా పనులన్నీ పక్కనబెట్టి కన్యాశుల్కాన్ని తిరగరాయడం, పునర్ముద్రించడమే ప్రథమ కర్తవ్యంగా భావించారట గురజాడ. దాంతో 'కొండుభట్టీయం' రాసేపని మీ ం వాయిదా పడింది.

'కన్యాశుల్కం' పునర్ముద్రణ తర్వాత గురజాడ 'కొండుభట్టీయం' రాయడం ప్రారంభించారు. రెండు అంకాలు పూర్తిచేశారు. మూడో అంకం రాయకుండానే వ్యావహారిక భాషోద్యమాన్ని ముందుకుతీసుకు వెళ్లడానికి ఆధునిక వచన రచనలు, ఆధునిక కవిత్వం ముమ్మరంగా రాయడం ప్రారంభించడంతో 'కొండుభట్టీయం' నాటక రచన పూర్తికాలేదట.

1934లో గురజాడ అప్పారావుగారి పుత్రులు రామదాసుగారు తండ్రిగారి ఆముద్రిత రచనలు వెదుకుతూంటే అసంపూర్ణ కొండుభట్టీయం బయటపడిందట. కిళాంబి రామానుజాచారిగారు దాన్నిమొదటిసారి సవరించి ప్రచురించారు. అసంపూర్ణమైనా అప్పారావుగారి సునిశిత హాస్యం, సమయస్ఫూర్తి, చమత్కారాలు, పాత్రలలో సజీవత కనిపిస్తాయి. పాత నమ్మకాల మీద విమర్శాబాణాలు కనిపిస్తాయి. కొందరు ఈ నాటకాన్ని పూర్తిచేయడానికి ప్రయత్నించారుగాని, గురజాడ శ్శైలినందుకోలేకపోయారు.

ఈ నాటకం అప్పారావుగారి చేతుల్లోనే సంపూర్ణతని పొంది ఉంటే కన్యాశుల్కానికి ధీటైన మరో నాటకం తెలుగులో ఉండేది. మరెవరు ఈ అసంపూర్ణనాటకాన్ని పూర్తిచేసినా అది అప్పారావుగారి మానసపుత్రిక కాదుగా?

## గ్రాంధిక భాషని ఎద్దేవ చేసిన 'బిల్హణీయం'

ఇవ్వాల్టికీ మనందరం మెచ్చుకుంటున్న కన్యాశుల్కాన్ని ఆ రోజుల్లో పండితులు పెద్దగా ఆదరించలేదట. అందుకు కారణాలు రెండు. ఒకటి – సనాతన సంప్రదాయాలు, మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉండడం, ప్రజలకి వాటిలో నమ్మకముండడం... రెండు – మాట్లాడుకునే భాషలోనే రచన సాగడం.

"కన్యాశుల్కంలాంటి హాస్యరసప్రహసనాన్ని వాడుక భాషలో రాయవచ్చుగాని, రసవత్తరమైన నాటకాన్నిగాని, చారిత్రకనాటకాన్నిగాని వాడుక భాషలో రాయడం సాధ్యంకాదని" అప్పట్లో కొందరు గ్రాంధిక వాదులు గురజాడతో వాదించారట.

దానికి జవాబుగా ఆయన 'బిల్హణీయం' రాశారు. 1909లో ఈ నాటకాన్ని రాయడం ప్రారంభించారు. ఒక అంకం 1910 ఆంధ్ర పత్రిక ఉగాది సంచికలో ప్రచురితమైంది. రెండో అంకం 1911 ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో ప్రచురితమైంది.

ఒక్కో అంకం ఒక్కో సంవత్సరం ప్రచురించారంటే అది అసంపూర్ణమైనా చదివి పాఠకులు ఆనందించారనే కదా! గురజాడ సహజ వ్యంగ్యధోరణి వల్ల ఒక్కో అంకాన్నీ విడివిడిగా ప్రచురించగలిగారు పత్రికవారు. పాఠకులు ఆదరించారు. ఈ రెండు అంకాలూ తప్ప మిగతా నాటక ప్రచురణ జరగలేదు. ఆ తర్వాత విశాలాంధ్రవారు ప్రచురించిన బిల్హణీయంలో గురజాడ స్వదస్తూరీతో వున్న కొన్ని పుటల్ని కలిపారు. అంటే గురజాడ నాటకాన్ని పూర్తిచేశారుగాని, అంతకు ముందు ప్రచురణ పూర్తిగా జరగలేదన్నమాట.

బిల్హణకవి శృంగార ప్రబంధానికి, దీనికీ ఏమీ సంబంధంలేదుగాని, గుజరాత్‌కి సంబంధించిన ఓ కథ ఆధారంగా గురజాడ ఈ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1323**

* * *

**Read other issues of Katha Keli Monthly @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Katha+Keli+Magazine&id=467**